# 46

# మధ్యాకాశపు ప్రసంగ వేదిక

## (14:6-13)

గత సంవత్సరాలలో, నేను రకరకాలైన స్థలాల్లో ప్రసంగించాను: చర్చి బిల్డింగ్స్‌లో, గృహాల్లో, వ్యాపార స్థలాల్లో, ఆట స్థలాల్లో, నక్షత్రాల క్రింద, ఓడ పైకప్పుమీద. అయినా గాలిలో తేలాడుతూ నేనెప్పుడూ ప్రసంగించలేదు. 14:6-13 దర్శనంలో, ముగ్గురు దేవదూతలు ఆకాశంలో ఎగురుతూ దేవుని యొద్దనుండి ప్రత్యేకమైన సందేశంతో ప్రతి యొక్కడు ఉన్నట్టు యోహాను చూచాడు.

గొఱ్ఱెపిల్ల యొక్క శత్రువుల పరిచయానికిని, ఏడు ఉగ్రత పాత్రలు కుమ్మరింప బడడానికిని మధ్య ఈ దేవదూతలు ప్రత్యేకమైన దర్శనాల్లో భాగమైయున్నారు. 14వ అధ్యాయంలో యితర దర్శనములతో పాటు, భయంకరమైన బాధలు అనుభవించే క్రైస్తవులకు ఆదరణ తెచ్చుటయే ఈ ముగ్గురు దేవదూతల ఉద్దేశమైయుంది.[1]

నేను ప్రసంగిస్తుండగా కునికిన ప్రజలు ఉన్నారు, కాని మధ్యాకాశపు ప్రసంగ వేదికనుండి చేసే ప్రసంగ సమయంలో నిద్రించడాన్ని నేను సిఫారసు చేయను.[2]

### మంచి వార్త (14:6, 7)

మన లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది, “అప్పుడు మరియొక దూతను చూచితిని. ... ఆకాశ మధ్యమున ఎగురుచుండెను” (6ఎ వ.). (పేజీ 83 చూడు.) 8:13లోని పక్షిరాజువలె, అందరు తనను చూచునట్లు దూత “ఆకాశ మధ్యమున ఎగురుతున్నాడు.” “మరియొక”[3] అనే మాటకు ఏ విధమైన ప్రత్యేకత లేదు. పనికి పిలువబడిన దేవుని వర్తమానికులలో కేవలం యితడు యింకొకడు.

ఈ దూత “నిత్య సువార్త ప్రకటించునట్లు[4]” ఉంది (6బి వ.).[5] ప్రకటనలో[6] “సువార్త” అనే పదం కన్పించేది ఈ ఒక్క చోటే. క్రొత్త నిబంధనలో యితర చోట్ల మనం విన్నదానికి ఈ సువార్తను కొందరు రచయితలు వేరు చేయ ప్రయత్నించారు, కాని యిది మరి యొకటి[7] అని నమ్మడానికి హేతువేమియులేదు. Myer Pearlman నొక్కి చెప్పినట్టు, “[సువార్త][8] ఒకే ఒక్కటుంది.” J. W. Roberts యిలా రాశాడు,

> [ప్రకటన 14 యొక్క] నిత్య సువార్త ఏదో యొక క్రొత్త సువార్తయో లేక తరువాత కాలపు ప్రత్యక్షతయో కాదు.[9] క్రీస్తు యొక్క మరణ పునరుత్థానములనే అదే సువార్త (1 కొరింథీ. 15:1-4) ఆ 144,000 మంది పొందింది, మనుష్యులందరికి ప్రకటించబడవలసింది (లూకా 24:47).[10]

సువార్త "నిత్య" సువార్త అని పిలువబడింది ఎందుకంటె, అది దేవుని నిత్య సంకల్పంలో భాగమైయుంది (ఎఫెసీయులకు 3:8–11). "దేవుని సువార్త తరువాత వచ్చిన తలంపు కాదు, చరిత్ర యొక్క దీర్ఘ పత్రికపై అంటించిన తరువాత వ్రాత కాదు."[11]

దూత యొక్క సువార్త సందేశం "భూనివాసులకు" (6సి వ.), లోక సంబంధమైన విషయాలలో తమ హృదయాలను కేంద్రీకరించుకున్నవారికి. గతంలో వారు దేవుని ప్రేమ ప్రస్తావనలను తిరస్కరించారు. కాని ప్రభువు వారికి మరొక అవకాశాన్ని యిస్తున్నారు. అలా చేయడంలో, దేవుడు ఎవరికీ అభిమానం చూపించడం లేదు: దేవదూత మాటలు "ప్రతి జనమునకును ప్రతి వంశమునకును ఆయా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకును" (6డి వ.).[12]

"గొప్ప స్వరముతో"[13] మాట్లాడుతూ, "దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి" అని భూనివాసులకు ఆ దూత ఆజ్ఞాపించాడు (7ఎ వ.). "దేవునికి భయపడి ఆయన ఆజ్ఞలను గైకొనుచుండవలెను" అని జ్ఞాని తెలియజేశాడు (ప్రసంగి 12:13). కైసరుకు భయపడి అతని మహిమపరచేదానికి బదులు, జనులు దేవునికి భయపడి ఆయనను మహిమపరచుచుండాలి.

"ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసినవానికే నమస్కారము" ప్రతివాడును చేయవలెనని కూడ దూత తెలిపాడు[14] (7సి వ.). గొప్పగా ప్రగల్భాలు చెప్పుకునేవాని ప్రతిమకు సమస్కరించడానికి బదులు, నిజంగా మహా ఘనమైనవాటిని సృజించిన దేవుని వారు ఆరాధించవలసియుంది.

"ఒక్క క్షణం ఆగు!" అని ఎవరేని ఆక్షేపణ చేయవచ్చు. "7వ వచనంలో మధ్య భాగాన్ని నీవు ఎగురగొట్టావు: 'భూనివాసులు' నిజ దేవుని ఆరాధించాలి ఎందుకంటే, 'ఆయన తీర్పుతీర్చు గడియ[15] వచ్చెను' [7బి వ.]. దూత సువార్తను ప్రకటిస్తున్నట్టు లేఖనం అంటుంది, కాని 'తీర్పుకు' సంబంధించిన సూచన సువార్తగా నాకు వినిపించ లేదు!"

కొందరు సువార్తను అపార్థం చేసికొంటారు. వారికది సిలువతో ఆరంభమై, సిలువతో అంతమై దేవుని ప్రేమనే మాట్లాడుతుంది. క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానాలు సువార్తకు కేంద్రమైయున్న మాట వాస్తవమే (1 కొరింథీయులకు 15:1–4), కాని రమ్యమైన ఆ "ప్రాచీన కథ" కంటె ఎక్కువైనది సువార్తకుంది. వాక్యంవలెనే సువార్త కూడా రెండంచుల ఎటువంటి ఖడ్గముకంటెను వాడిగానుంటుంది (హెబ్రీయులకు 4:12); అది కేవలం దేవుని ప్రేమను మాత్రమే గాక, ఆయన న్యాయాన్ని కూడ పలుకుతుంది. ఒకడు సువార్తను నిరాకరించితే, ఫలితాలు కూడ విపత్కరంగా ఉంటాయనేది సువార్త సందేశంతో కూడియున్న దుఃఖకరమైన వార్తయై ఉంది.[16]

"నేను ఆయననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురనియు" (యోహాను 8:24), "నేను వెళ్లుచోటికి మీరు రాలేరనియు" ప్రభువైన యేసు తెలిపారు (యోహాను 8:21). "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశించెదరనియు" ఆయన అన్నారు (లూకా 13:3). గ్రేట్ కమిషన్ యివ్వడంలో ఆయన యిలా చెప్పారు: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి

శిక్ష విధింపబడును" (మార్కు 16:16). యోహాను ప్రేమ అపొస్తలుడని పిలువబడ్డాడు. అయినా, "కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును" అని అతడు కూడ బోధించాడు (యోహాను 3:36).

Thomas Torrance యిలా అన్నాడు, "సువార్తలో ఈ భాగాన్ని ... సిలువ యొక్క ఛాయా దిశను మనం మరచిపోయే మొగ్గు చూపుతాము."[17] H. L. Ellison యిలా రాశాడు, "దేవుని నిత్య విశేషాధికారాన్ని నిర్లక్ష్యం చేసే సిలువ యొక్క ప్రకటన ఎల్లప్పుడు సువార్త కంటె తక్కువైనదైయుంటుంది."[18]

ఏదికాకపోయినా, దేవదూత మాటలు పలు విషయాలలో "సువార్తగా" అర్హత కలిగి ఉంది. అతని మాటలు భూనివాసులకు సువార్త, ఎందుకంటె దేవునివైపుకు తిరగడానికి అవి మరొక అవకాశాన్ని ప్రకటిస్తాయి. అవి క్రైస్తవులకు కూడ సువార్తయే, ఎందుకంటే దేవుని ఉద్దేశాలు చెడగొట్టబడవు, బడనేరవు అని అవి అభయమిస్తాయి. ఒక రచయిత దీన్ని ఈ విధంగా అన్నాడు:

> లోకంలో దేవుని ఉద్దేశాలు ఓడింపబడవు అని ఎరుగుట సువార్తయే; తన నీతి కారణాన్ని పాపిష్టి జనము యొక్క కాళ్లక్రింద త్రొక్కబడడానికి దేవుడు ఎన్నడూ అనుమతించడు అనేది సువార్తయే. అప్పుడు, పాపులు నశించిపోతారని కాదుగాని నీతి జయింప బడుతుందనే వాస్తవం ఆనందాన్ని కలిగిస్తుంది. దేవుని ప్రేమ ఎంత పరిశుద్ధమైనదో ఆయన ఉగ్రతయు అంతే పరిశుద్ధమైనదని మనం ఎన్నడూ మరువకూడదు. తన్ను ఎదిరించువారు తప్పించుకోలేరని అటు పరిశుద్ధులు యిటు పాపులు కూడ ఎరుగవలసియుంటుంది.[19]

## చెడ్డ వార్త (14:8)

మధ్యాకాశ ప్రసంగ వేదికను మొదటి వర్తమానికుడు విడిచిన తరువాత, రెండవ వక్త అతని స్థానానికి వచ్చాడు: "వేరొక దూత, ... అతని వెంబడి వచ్చి ... మహా 'బబులోను కూలిపోయెను కూలిపోయెను'[20] అని చెప్పెను" (8ఎ వ.). (పేజీ 83 చూడు.) భౌతికమైన బబులోను పతనాన్ని గూర్చి ప్రవచించినప్పుడు యెషయా ఈ మాటలను ఉపయోగించాడు (యెషయా 21:9); ఆత్మ సంబంధమైన బబులోను యొక్క పతనాన్ని గూర్చి ముందుగా తెలుపుటకు యిక్కడ దూత ఉపయోగిస్తున్నాడు.

17, 18 అధ్యాయాలలో చూడబోయే మహా బబులోను తొలిసారిగా యిక్కడ ప్రస్తావించబడింది. 17వ అధ్యాయంలో అది అందమైన, కాని సిగ్గులేని, కాళ్లు చాచుకొని మృగము మీద కూర్చున్న స్త్రీగా చిత్రింపబడింది (3 వ.); ఆ మహా పెద్దదైన జంతువుతో విదితమైన సంబంధం కలిగియున్నట్టుంది. దాని నొసటిమీద ఈ పేరు వ్రాయబడింది: "–మర్మము, వేశ్యలకును భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను" (5 వ.). (పేజీ 169 చూడు.)

17వ[21] అధ్యాయానికి మనం చేరేవరకు "మహా బబులోనును" గూర్చిన చర్చ ప్రధానంగా నిలుపుచేశాం. అయితే మన స్టడీలోని ఈ సందర్భంలో కొన్ని మాటలు అనుకొందాం: "ప్రాచీన మెసొపొతమియుల పట్టణమైన బబులోను ప్రపంచ సామ్రాజ్యానికి

రాజకీయమైనదియు మతపరమైనదియునైన రాజధాని నగరమైయుండి, విలాసానికిని నైతిక దుర్నీతికిని ప్రసిద్ధిగాంచినదైయుంది."[22] "మహా" బబులోను అనే పేరు నెబుకద్నెజరు యొక్క డంబపు మాటలను గుర్తుచేస్తుంది: "–బబులోనును ఈ మహా విశాలపట్టణము నా బలాధికారమును నా ప్రభావఘనతను కనపరచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా?" (దానియేలు 4:30). ఈ డంబపు మాటలవెంట సామ్రాజ్యం నెబుకద్నెజరు యొద్దనుండి తీసివేయబడినట్టు దేవుని ప్రకటన వచ్చింది (దానియేలు 4:31). కడకు, మాదీయ పారసీకులు నెబుకద్నెజరు వారసులనుండి రాజ్యాన్ని లాగివేసికొన్నారు. Albert Baldinger యిలా కామెంట్ చేశాడు,

> కోరెషు క్రింద పారసీకులకు ప్రాచీన బబులోను వశమవ్వడం ... హెబ్రీ మనస్సుమీద గాఢమైన ముద్రను వదలింది, దేవుని రాజ్యాన్ని వ్యతిరేకించిన సంస్థలుగాని, ప్రజలుగాని, అధికారములుగాని చివరకు శిథిలాలుగా దర్శింపబడతాయనే విషయం సరిగా గుర్తించబడింది.[23]

8వ వచనం మనం పరిశీలించినప్పుడు ఈ పూర్వ చరిత్రను మనస్సులో ఉంచుకో: "మోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార[24] మద్యమును సమస్త జనములకు త్రాగించిన యీ మహా[25] బబులోను కూలిపోయెను కూలిపోయెను."[26] "వేశ్యలకు తల్లియైన" దానిని గూర్చిన కొన్ని వాస్తవాలను చూద్దాం.

(1) "మహా బబులోను" దేవుని శత్రువని స్పష్టమయింది. ఘటసర్పము యొక్క మూడవ ఏజెంట్‌గా దీన్ని మనం చూడబోతాం: మృగము క్రైస్తవులను భయపెట్టింది; అబద్ధ ప్రవక్త క్రైస్తవులను మోసగించ ప్రయత్నించింది; బబులోను క్రైస్తవులను చెరపడానికి ప్రయత్నిస్తుంది. ప్రస్తుతానికి, ప్రభువు మార్గంలోనుండి ఆకర్షణతో మనలను తొలగించ ప్రయత్నించే సెక్యూలర్ యిన్‌ఫ్లూయెన్స్‌గా మనం దాన్ని గుర్తించితే చాలు.[27]

(2) దేవునినుండి జన సమూహములను ఆకర్షించడంలో అది విజయం సాధించింది: "మోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యమును సమస్త జనములకు త్రాగించింది." ఒక వ్యక్తిని పాడుచేయడానికిగాను ఆటంకాలను దింపివేయడానికి సారాయిని సాధనంగా ఉపయోగించుకొనే నీతి నియమాలు లేని వ్యక్తి యొక్క ఉదాహరణమిది. గత పాఠంలో నొక్కి చెప్పబడినట్టు, ఈ లేఖన భాగము ఆత్మసంబంధమైన వ్యభిచారాన్ని సూచిస్తుంది (ప్రభువుకు అపనమ్మకంగా ఉండడం) భౌతికమైన జారత్వాన్ని కూడ యిది చుట్టి వస్తుంది.

(3) చివరికి, బబులోను నాశనమైయ్యింది. అది ఎంత ప్రాముఖ్యమయ్యింది, ప్రభావముగలదైయున్నప్పటికిని, అది పడిపోయింది.[28] దాని పతనం ఎంత నిశ్చయమైన దంటే, అది ముందుగానే సంభవించినట్టు దూత పలికాడు:[29] "మహా బబులోను కూలిపోయెను కూలిపోయెను." ప్రభువు మార్గాలకు వ్యతిరేకమైన పాలసీలుగలవారు తమయందు స్వనాశన బీజాలను కలిగియుంటారు.

బబులోను నాశనాన్ని దేవుడు ఎందుకు ప్రకటించాడు? పాక్షికంగా, బబులోనుచే ప్రభావితులైన అవిశ్వాసులను ఆయన హెచ్చరించుచున్నాడు. చెడ్డ సమాచారం తమ

మార్గాల్లో వారిని నిలుపుచేసేవరకు కొందరు శుభవార్తను ఆలకించరు. హెబ్రీ రచయిత యిలా చెప్పాడు, "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీయులకు 10:31). పౌలు యిలా వ్రాశాడు, "కావున మేము ప్రభువు విషయమైన భయమునెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాము" (2 కొరింథీయులకు 5:11ఎ; KJV).

బహు ప్రత్యేకంగా, బబులోను యొక్క సౌందర్యము, సొగసుచే ఏ క్రైస్తవుడైనా ఆకర్షించబడితే, అట్టివానికి 8వ వచనం హెచ్చరికయైయుంది. మెసొపొతమియాలోని ప్రాచీన బబులోను ఎంత నిశ్చయంగా నాశనమయ్యిందో అంత నిశ్చయంగా ఈ బబులోను నాశనమౌతుందని ఏ చంచలుడైనా తెలిసికోవలసిన అవసరముంది. ఈ సత్యాన్ని చర్చించేటప్పుడు, "ముందుగా ఓడింపబడిన అభ్యర్థికి నీ ఓటు వేస్తావా?" అని సువార్తికుడైన John Risse అడిగాడు.[30] అతని వర్తమానం స్పష్టంగా ఉంది: ఎవని పతనము ముందుగా నిర్ణయించబడిందో, ఆ వ్యక్తి లేక విధానం పక్షంగా ఎందుకు చేరతావు?

## నీవు కోరుకో[31] (14:9-13)

మంచి వార్త – చెడ్డ వార్త ప్రకటించబడింది. చివరి దూత తన ప్రత్యక్షతను కనుపరచు సమయం వచ్చింది. యోహాను పాఠకులకు అది నిర్ణయించుకునే సమయం.[32]

**అవిశ్వాసుల గతి (9–12 వచనాలు)**

తీర్పుకు ప్రమాణాన్ని తెలపడంతో మూడవ దూత ఆరంభించాడు: (పేజీ 83 చూడు.) "ఆ క్రూర మృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారముచేసి, తన నొసటియందేమి చేతిమీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల" తీర్పు వానిమీదికి వస్తుంది (9బి వ.).

రెండవ మృగము (అబద్ధ ప్రవక్త) "భూమియు దానిలో నివసించువారును మొదటి మృగమునకును" (13:12), దాని ప్రతిమకును (13:15) నమస్కారము చేయునట్లు బలవంతము చేయుచున్నది. తదుపరి "కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును" (13:16) వారు తప్ప "క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది" (13:17). అధ్యాయం 13, మృగమును పూజించి దాని ముద్ర వేయించుకున్నవారికి కొద్ది కాలపు ప్రయోజనములు కలిగిస్తుంది.

తరువాత, 14వ అధ్యాయం దీర్ఘ కాలపు ఫలితాలను అవుట్‌లైన్ చేస్తుంది: "ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటియందేమి చేతిమీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును" (9బి, 10ఎ వచనాలు). మృగము యొక్క ముద్రతోనున్నవారు "మోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యముతో మత్తులైయున్నారు" (14:8). ఇప్పుడు వారు దేవుని ఉగ్రత

అను మద్యమును త్రాగనైయున్నారు.[33] "దేవుని ఉగ్రతయను మద్యము" "సంపూర్ణమైన బలముతో" ఉంటుంది;[34] కనికరమను ఒక (బొట్టు) చుక్కతో కూడ కలుపబడదు.

ఈ జీవితంలో, దేవుని కనికరము యొక్క ఉపకారములను బహు భక్తిహీనుడు సహితము అనుభవించును. "ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించు చున్నాడు" (మత్తయి 5:45). ప్రభువును నిరాకరించుటలో నిలకడగా ఉండువారు, తీర్పు దినమున కనికరమును పొందరు.

ఊహించగల అతి భయంకరమైన మాటల్లో మారుమనస్సు పొందనొల్లనివారి శిక్ష వర్ణించబడింది: "పరిశుద్ధ దూతల యెదుటను గొర్రెపిల్ల యెదుటను అగ్ని గంధకముల చేత[35] వాడు బాధింపబడును" (14:10బి). అగ్ని గంధకముల చిత్రం సొదొమ గొమొఱ్ఱాలనుండి వచ్చింది (ఆదికాండము 19:24; యూదా 7 చూడు). దేవదూతల యెదుటను క్రీస్తువారి యెదుటను బాధింపబడుదురు అనే "వర్ణన" శిక్షింపబడువారిమీద[36] కుప్పగా పోయబడు అవమానము అలంకార రూపంలో చూడబడింది. నమ్మకమైన క్రైస్తవులు కనికరం లేకుండ పరిహసించే జన సమూహం యెదుట హింసింపబడ్డారు. అలాగే, ప్రభువు పట్ల నిలువనివారు, పరిశుద్ధ[37] సమూహం యెదుట బాధింపబడ్డారు.

యోహాను యిలా కొనసాగించాడు, "వారి బాధసంబంధమైన పొగ యుగ యుగములు లేచును; ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనినయెడల వాడును రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారైయుందురు" (11 వ.). దేవుని ఆరాధించినవారిని కొరతమీద కాల్చిన పొగ కొద్ది నిమిషాలు మాత్రమే పైకి లేచింది గాని, అది అంతరించిన తరువాత, "దేవుని సహవాసంలో నిత్యజీవమును తనయందు కలిగియున్నట్టు అతడు కనుగొన్నాడు."[38] మరోవైపు, మృగమునకు నమస్కారము చేసినవారి పొగ "యుగయుగములు" లేచును. వారు విశ్రాంతినెరుగరు – కేవలం బాధ మాత్రమే, వర్ణింపజాలని బాధ.

10, 11 వచనాలను నేను చూచిన రెండు కామెంటరీలు ''sub-Christian'' అని పిలిచాయి. "ప్రతివానిని ప్రేమించుటకు మనకు ఎవరు బోధించారో ఆ యేసుకు ఈ లేఖనం యోగ్యమైనది కాదు" అని యితరులు వక్కాణించారు. క్రొత్త నిబంధనలోని ఏ యితర రచయితకంటెను, వక్త కంటెను నిత్య శిక్షను గూర్చి ప్రభువైన యేసే అధికంగా తెలిపారు. ఈ అంశం మీద క్రీస్తువారి మోమాటంలేని మాటలు కొన్ని ఈ క్రింద యివ్వబడ్డాయి:[39]

> మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమునుకూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి (మత్తయి 10:28).

> నీ కన్ను నిన్ను అభ్యంతరపరచినయెడల దాని తీసిపారవేయుము; రెండు కన్నులు కలిగి నరకములో పడవేయబడుటకంటె ఒంటికన్ను[40] గలవాడవై దేవుని రాజ్యములో ప్రవేశించుట మేలు. నరకమున వారి పురుగు చావదు; అగ్ని ఆరదు (మార్కు 9:47, 48; 43–46 వచనాలను కూడ చూడు).

> అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి – "శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. … వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్తయి 25:41–46).

ఒక ఆదివారమున, దుష్టుల శిక్షను గూర్చి ఒక సువార్తికుడు ప్రసంగించాడు. మరునాటి ఉదయమున యుద్ధం సాగించే తీరులో ఒక యువకుడు తన స్టడీకి వచ్చి యిలా అన్నాడు, "నీవు నిన్న చెప్పినదానితో నేను ఏకీభవించడం లేదని నీవు ఎరగాలని నేను తలంచుతున్నాను."

"అది ఏమిటి?" అని సువార్తికుడు అడిగాడు.

"భక్తిహీనులు నిత్య శిక్షకు వెళ్లతారని నీవు చెప్పావు, వారు వెళ్లతారని నేను నమ్మను!"

"ఓ," అంతేనా? "నీవు మత్తయి 25:46ను చదివినట్టయితే, నాతో నీకు ఏలాటి అనంగీకారం లేదుగాని, యేసుక్రీస్తుతో ఉన్నట్టు నీవు చూస్తావు. నీవు వెళ్లి వెంటనే ఆయనతో సెటల్ చేసికోమని"[41] నేను నీకు సలహా యిస్తున్నాను.

మూడవ దూత ముగించిన పిమ్మట, యోహాను దైవప్రేరేపితమైన కామెంటును అందులో ఉంచాడు: "దేవుని ఆజ్ఞలను, యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును" (12 వ.).[42] దేవుడు సమస్తము సమకూర్చి జరిగిస్తాడనే ఎరుక క్రైస్తవులు ధైర్యముతో కొనసాగించేలా చేస్తుంది. ఏదియెలాగున్నా, ఎవరు ఓర్పు కలిగి ఉంటారో గమనించు: "దేవుని ఆజ్ఞలను యేసును గూర్చిన విశ్వాసమును గైకొనువారు."[43] మనలో ఎవడును పరిపూర్ణుడుగా జీవించజాలడు, కాని దేవుడు మనతో ఉండి మనలను బలపరచాలని మనం కోరుకుంటే, మనకు సాధ్యమైనంత శ్రేష్ఠంగా ప్రయాసపడవలసి ఉంటుంది! విశ్వాసాన్ని కాపాడుకొంటూ, ఆయన చిత్తాన్ని జరిగించడానికి తమ్మును తాము అప్పగించుకొన్నవారిని దేవుడు దీవిస్తాడు.

### నమ్మకమైనవారి గతి (13 వ.)

కొన్నిసార్లు సంగ్రహం చేసేవారు అతి శ్రేష్ఠమైన పాయింటును చివరివరకు ఉంచుకొంటారు. అది మధ్యాకాశపు వర్తమానంలో సత్యమైయుంది: మూడవ దూత ముగించిన తరువాత, "వ్రాయుమని[44] పరలోకమునుండి యొక స్వరము చెప్పగా"[45] విన్నాడు: "ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యు(లు)[46] 'నిజమే,'[47] వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారివెంట పోవునని **ఆత్మ** చెప్పుచున్నాడు"[48] (13 వ.).

ప్రకటనలో యిది రెండవ ధన్యత,[49] మరియు ఈ గ్రంథంలోని బహు ఎక్కువ ఆదరణకరమైన మాటలు యిందులో ఉన్నాయి. సంవత్సరాల గుండా లక్షలాదిమంది విలపించువారిని ఈ లేఖనం ఓదార్చింది. ఇంతవరకు ఈ వచనం నీకు కంఠత రాకపోతే, దాన్ని నీవు కంఠత చేయి.

జీవితమంతటిలో కష్టపడి పనిచేసి, వారి చివరి దినాలను జబ్బుతోను వేదనకరమైన దేహములో తమ చివరి దినాలు గడిపిన నమ్మకమైన క్రైస్తవుల సమాధి కార్యక్రమాల్లో

నేను తరచుగా ప్రసంగించాను. అట్టివారి విషయంలో ప్రకటన 14:13 అసాధారణంగా సమయోచితమైయున్నట్టుగా గోచరిస్తుంది. ఈ నమ్మకస్థులైనవారికి మరణం నిజంగానే దీవెనకరమైయుంది; చివరికి వారికి విశ్రాంతి లభించింది.

చనిపోయినవారికందరికి ఈ వచనం దీవెనలు వాగ్దానం చేయదు, కాని "ప్రభువునందు" మృతినొందు మృతులకే చెందుతుందని నేను సహజంగా నొక్కి చెప్తుతాను. సువార్తకు లోబడినప్పుడు, మనం "క్రీస్తులోనికి బాప్తిస్మం" పొందుతాం (రోమా 6:3; గలతీయులకు 3:27ను కూడా చూడు). "క్రీస్తునందు" మనము నూతన సృష్టి (2 కొరింథీయులకు 5:17); "క్రీస్తునందు" మనము దేవుని కుమారులము (గలతీయులకు 3:26); "క్రీస్తునందు" ఆత్మ సంబంధమైన సకల ఆశీర్వాదములను పొందుతాం (ఎఫెసీయులకు 1:3). "క్రీస్తునందు" అనే ప్రయోగం ఎంతటి ప్రత్యేకమైన సంబంధాన్ని సూచిస్తుందంటే, మనం క్రీస్తునందు ఆయన మనయందున్నట్టి సంబంధాన్ని చెప్తుతోంది (కొలస్సయులకు 1:27, 28).

ఏదియెలాగున్నా, మనం అలాటి సంబంధంలో లేకుండడానికి కోరుకోవచ్చు. తన భూ పరిచర్య అంతమయ్యే కాలంలో, ప్రభువైన యేసు తన శిష్యులకు ఈలాటి సవాలు నిచ్చారు:

> నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనేకాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును (యోహాను 15:4-6).

"ప్రభువునందు" మృతినొందినవారు, మొదట వారు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారు, అటు తరువాత మరణ పర్యంతము క్రీస్తునందు నమ్మకముగా నిలిచి యుండువారు (ప్రకటన 2:10 చూడు). "వారి మరణము ధన్యకరమైనది; దేవుని ప్రజల కొరకు భద్రం చేయబడిన సబ్బాతు విశ్రాంతిలో" వారు ప్రవేశిస్తారు (హెబ్రీయులకు 4:9). వారి మరణము "దేవుని దృష్టిలో విలువగలది" (కీర్తన 116:15).

ప్రకటన 14:13కు సామాన్య వర్తింపులు ఉండవచ్చు. కాని యోహాను పాఠకులకు అది ప్రత్యేకమైన అర్థమిస్తుంది: "ప్రయాసలు అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి, అలసట చెందేవరకు ప్రయాసపడినవారని అర్థం వస్తుంది. మృగముచేత వారు పెట్టబడిన కష్టాలు, అలసట చెందేవరకు పరిశుద్ధులను అరగదీశాయి."[50] "ప్రభువునందు" మృతిపొందడమంటే, తమ కొరకు మరణించినవానికొరకు వారు యింకను నమ్మకంగానే ఉన్నారు. "విశ్రాంతి అనే మాటకు అక్షరార్థం – వారు సేదదీర్చబడతారు."[51] గనుక క్రైస్తవులు చనిపోయినప్పుడు – మృగము యొక్క ఒత్తిడులకు, బబులోను యొక్క ఆకర్షణలకు లొంగనివారు – మృగముచేతను, వాని అనుచరులచేతను పెట్టబడిన

బాధలను, యాతనలను తట్టుకొని చివరకు వాటన్నిటినుండి వారు విశ్రాంతి పొందుతారు. ప్రభువు సముఖంలో వారి ఆత్మలు సేదదీర్చబడతాయి. ఆహా, ఎంతటి వ్యత్యాసం! ఈ జీవిత అనంతరం, మృగమును అనుసరించినవారు, "రాత్రింబగళ్లు నెమ్మదిలేనివారై" యుంటారు (11 వ.). అదే సమయంలో గొఱ్ఱెపిల్లను వెంబడించినవారు "తమ ప్రయాసలు మాని విశ్రాంతి పొందుతారు" (13 వ.).

14వ అధ్యాయం అంతటిలో, నీవు కోరుకునేది ఏదో అది బయట నిలుపబడింది. "కొద్ది దినాలు సుఖ జీవనాన్ని నీవు కోరుకోవచ్చు, దానివెంట నిత్యత్వంకొరకు నరకం వస్తుంది, లేదా కొద్ది దినాలు శ్రమానుభవాన్ని నీవు కోరుకోవచ్చు, దానివెంట నిత్య పరలోకం వస్తుంది" అన్నట్టు పాఠకుడు చెప్పబడ్డాడు. దాని వెలుగులో చూస్తే, అదేదో కోరుకునేది కష్టం కాదు. విషాదకరంగా, జనులు కన్నులు మూసికొని వెనువెంట ఉండే భవిష్యత్తును కోరుకుంటారు.

ఇలా కోరుకునేదాన్ని ఆత్మ ఎంతో స్పష్టంగా తెలియజేసినది వాస్తవం. తన ప్రజలు నమ్మకస్థులై జీవించడం కష్టమనే సంగతి ప్రభువు గుర్తించారు. అవమానము, బాధ, తమకు తమ కుటుంబాలకు మరణం గనుక ఆయనను ఎరుగమనే శోధనగా ఉంటుందని ప్రభువు ఎరుగు. కష్టతరంగాను, సరిగాను ఉండేదానికి బదులు ప్రకాశవంతంగాను మెత్తగాను ఉండే మార్గాన్ని తీసికొనేలా ప్రజలు శోధింపబడతారని ప్రభువు ఎరుగు. "దూర ప్రయాణపు దృష్టిని తీసికోమని" ఆయన తన హెచ్చరికను కొనసాగిస్తున్నాడు.

## ముగింపు

రెండవ ప్రపంచ యుద్ధంలో బహుగా జ్ఞాపకం ఉంచుకొనవలసిన దినం ఏదంటే D-Day:[52] ఐరోపాను విడుదల చేయడానికి చివరి ప్రయోగం జూన్ 6, 1944 Normandy (నర్మండే) యొక్క సమైక్య దండయాత్ర జరిగిన రోజు. నీ జీవితంలో బహుగా జ్ఞాపకం ఉంచుకొనవలసిన రోజు "D-Day" తీర్మానించుకోవలసిన రోజు – పాప బంధకాలనుండి విడుదల చేయబడే రోజు, నీ జీవితాన్ని ప్రభువుకు సమర్పించుకున్న రోజు.

రెండే రెండు మార్గాలున్నట్టు మన స్టడీ స్పష్టపరచింది: అపవాది కొరకు జీవించి, తాను ఎక్కడ నిత్యత్వం గడపనైయున్నాడో అక్కడ నీ నిత్యత్వం గడపడం (20:10), లేదా ప్రభువుకొరకు మనం జీవించి ఆయనతో నిత్యత్వం గడపడం (21:3). తన్ను కోరుకోవలసిందిగా ప్రభువు బలవంతం చేయరు. ఆయన తన కనికరాన్ని విస్తరింపజేస్తాడు, అయితే దాన్ని మనం అంగీకరింపవచ్చు, నిరాకరింపవచ్చు. మనం కోరుకుంటాం – అప్పుడు మనం ఫలితాలను లేక పర్యవసానాలను అందుకుంటాం.

1829లో, తపాలాను దోచుకున్నందుకును, హత్య చేసినందుకును George Wilsonన్ను ఉరి తీయడానికి తీర్పు తీర్చారు. ప్రెసిడెంట్ Andrew Jackson అతన్ని క్షమించాడు. అయితే Wilson క్షమాభిక్షను నిరాకరించి తాను అంగీకరించకుంటే అది క్షమాపణ కాదని అతడు నిగ్గదీశాడు. ఇది చట్టపరమైన సంగతి అంతకు ముందు ఎన్నడు అమెరికాలో

యిది లేవనెత్తబడలేదు. కేసు సుప్రీంకోర్టుకు వెళ్లింది, ప్రధాన న్యాయమూర్తి John Marshall తన తీర్పును యిలా తెలియజేశాడు:

> క్షమాపణ అనేది పత్రం అందులో సంబంధమున్న వ్యక్తి అంగీకారం మీద ఆధారపడియుంటుంది. మరణదండన క్రింద ఉన్నవాడు క్షమాపణను అంగీకరించడానికి నిరాకరించినప్పుడు, అది క్షమాపణ కాదు అని ఊహించడం కష్టమేమీ కాదు. George Wilson ఉరి తీయబడవలసిందే.[53]

నేడు దేవుడు తన క్షమాభిక్షను నీకు విస్తరింపజేశాడు. విశ్వాసము విధేయతలతో నీవు దాన్ని అంగీకరించవచ్చు. నిర్ణయం నీది. పర్యవసానాలను దృఢంగా గ్రహించుకో.

సూచనలు

[1]14వ అధ్యాయంలోని మూడు భాగాలు కాలక్రమంలోనివిగా ఆలోచించనవసరం లేదు. ఒకే చర్చనీయాంశానికి మూడు భాగాలు వేరైన మార్గాలుగా తెలుపుతాయి: "చివరిలో దేవుని ప్రజలే జయమొందుతారు." మూడు భాగాలను కాలక్రమంలో పెట్ట కోరుకుంటే, 144,000 మంది యోహాను నాటి నమ్మకస్థులైనవారినే గాని, అన్ని కాలాల్లో నమ్మకస్థులకు వర్తిస్తున్నట్టు తలంచకూడదు. [2]మధ్యాకాశపు ప్రసంగ వేదిక అనే ఐడియా Eugene Peterson నుండి వచ్చింది. "మధ్యాకాశపు ప్రసంగ వేదికనుండి ప్రసంగాలు" అని అతడన్నాడు. (*Reversed Thunder* [San Francisco: HarperCollins Publishers, 1988], 128). [3]మిఖాయేలు యొక్క దూతలు కాక (12:7), ప్రస్తావించబడిన చివరి ప్రభువు దూత ఏడవ బూరను ఊదినవాడు (11:15), అతనికి 14:6కు చాల దూరముంది. [4]KJVలో "the everlasting gospel" ("నిత్య సువార్త" అని ఉంది. చేతిప్రతుల రుజువు "the"కి బదులు "an" యిష్టపడుతుంది. అయితే "an" అనే ఆర్టికల్లో ఏ ప్రత్యేకతా లేదు. "సువార్తకు" ముందు పౌలు ("the")ని ఉపయోగించలేదు – రోమీయులకు 1:1లో. [5]రెండవ రాకడ సమయం సమీపించే కొలది, దేవదూతలు అక్షరార్థంగాను, వ్యక్తిగతంగాను సువార్త ప్రకటిస్తారని కొందరు ఉపదేశిస్తారు. ఈ లేఖనం ఆలాటి భావనను ఉపయోగించలేదు. సువార్తను ప్రకటించే బాధ్యతను దేవుడు మనుష్యులకు యిచ్చాడు, దూతలకు కాదు (మత్తయి 28:18–20; మార్కు 16:15, 16; 2 కొరింథీయులకు 4:7 చూడు). [6]"సువార్త" అని తర్జుమా చేసిన గ్రీకు పదం యొక్క క్రియా వాచక రూపం 10:7 కన్పిస్తుంది. "పెద్ద సందేశంతో చిన్న పుస్తకం" ప్రకటన 3లో 10:7పై నోట్సును చూడు. నామవాచక రూపం కన్పించేది ఈ స్థలంలోనే. [7]"సువార్త" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "మంచి వార్త" అనే సాధారణ భావంలో ఉపయోగించనగును. మొదటి దూత సందేశం "సాధారణ మంచి వార్తకు" యోగ్యత అరుదుగా పొందుతుంది. అయితే, దైవప్రేరేపిత మనుష్యులచేత ప్రకటింపబడిన సువార్తలో ఒక దృశ్యం తెలుపబడింది. అది "మరియొక సువార్త" కాదని నమ్మడానికి యిది హేతువునిస్తుంది. (2 కొరింథీయులకు 11:4 మరియు గలతీయులకు 1:6, 7లను చూడు.) అది సువార్త గాక మరేదీ కాదని నమ్మడానికి ఆటంకం లేదు. [8]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 131. [9]ప్రకటన 14:6, 7లో వర్ణింపబడిన దూత U.S.Aలోని New York రాష్ట్రంపై ఎగురుతూ, ఫలాని అక్షరాలు చెక్కబడిన పలకలను ఒకచోట పదిలం చేస్తున్నట్టు, మోర్మనిజం స్థాపకుడు Joseph Smith వాటిని కనుగొని, ప్రచురణకొరకు చదివి అర్థం చేసికొన్నట్టు లేటర్ డే సెయింట్స్ ఉపదేశిస్తారు. అపొస్తలులకియ్యబడిన ప్రత్యక్షత సంపూర్ణమైయున్నట్టు క్రొత్త నిబంధన ఉపదేశిస్తుంది (యోహాను 16:13; 2 పేతురు 1:3; యూదా 3). "తరువాత కాలపు ప్రత్యక్షతలు" దేవుని వాక్యానికి చేర్చుతున్న దోషం కలిగియుంటారు (ప్రకటన 22:18, 19). [10]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 119.

[11]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 259. [12]ముందుగా చెప్పినట్టు, "భూనివాసులు" అనే పదం (లేక దానికి

సమానమైనది) అవిశ్వాసులను సూచిస్తుంది. "ప్రతి వంశము, ప్రజ, జనము భాషలు మాట్లాడువారు" అంటే "ప్రతి ఒక్కడని" చిత్రించి చూపడమైయుంది. [13]దూత మధ్యాకాశంలో ఎగిరింది అందరికి కన్పించడానికి, పెద్ద స్వరంతో పలికింది అందరు వినగలగడానికి. [14]10:6లో దేవుని వర్ణించడానికి దాదాపు ఒకే రకమైన మాటలు ఉపయోగించబడ్డాయి. 14:7లోని విన్నపం, లుస్త్రలో అన్య శ్రోతలకు పౌలు చేసిన విన్నపంలాంటిదే (అపొస్తలుల కార్యములు 14:15). 14:7లో తాను నిర్మించిన లోకం ద్వారా జనులు నిజ దేవుని తెలిసికోవలసి యుంటుందని వివరించబడింది (రోమా 1:18–21 చూడు). [15]"గడియ" అనేది సరియైన సమయము అనే పదాలు అపొస్తలుడైన యోహాను ఉపయోగించిన మాదిరి పదమే. [16]అపార్థం చేయబడడం నాకు యిష్టం లేదు. సువార్తను కేవలం నికాకరించినంత మాత్రాన ప్రజలు నశించిపోరు అదే నిజమైయున్నట్టయితే, జనులకు సువార్త ప్రకటించక పోవడమే ఉత్తమమైయుంటుంది; ఆ విధంగా వారు దాన్ని నిరాకరించే అవకాశమే ఉండదు. క్రీస్తు ప్రభువు అవతరించక ముందే మానవ జాతి నశించిపోయి ఉంది; అందుకే ఆయన వచ్చారు. అదే సమయంలో, సువార్తను అంగీకరించే అవకాశముండి దాన్ని తిరస్కరించడంలో ప్రత్యేకమైన కీడు ఉంది! [17]Thomas F. Torrance, *The Apocalypse Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 96. [18]H. L. Ellison, *1 Peter-Revelation,* Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 71. [19]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 87. [20]"కూలిపోయెను" అని మరల అనడం, ప్రత్యేకించి ఆ ప్రతిపాదనను నొక్కి చెప్పడానికే; ప్రవచింపబడిన సంభవం నిశ్చయంగా జరుగుతుందని నొక్కి చెప్పడమైయుంటుంది.

[21]మహా బబులోనును గూర్చిన చర్చకొరకు "బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" అని ఈ పుస్తకంలో తరువాత కన్పించే పాఠంలో చూడు. [22]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 273. [23]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 79. [24]"అవినీతి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "జారత్వానికి" నిలుస్తుంది (KJV చూడు). [25]"Passion" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం బహు సాధారణంగా "ఉగ్రత" అని తర్జుమా చేయబడుతుంది (KJV చూడు). [26]KJV "పట్టణం" అనే మాట చేర్చుతోంది. ఈ వచనంలో "పట్టణం" అనే పదాన్ని చేతిప్రతుల రుజువు సపోర్టు చేయదు; 17:18లోను బబులోను "భూ రాజులనేలు మహా పట్టణముగా" సూచింపబడింది. [27]యోహాను కాలంలో, "బబులోను" అనేది రోమా పట్టణానికి సింబల్‌గా మొదటిది, మున్ముందుండేది అని మన పఠనంలో పలుమార్లు మనం గుర్తించాం (17:9, 18); అయితే అది అంతకంటే ఎక్కువగా సింబలైజెయుంటుందని మనం చూడబోతాం. [28]బబులోను కూలిపోవడం 18వ అధ్యాయంలో వివరించబడింది. [29]ప్రాచీన బబులోను పట్టణాన్ని గూర్చి మాట్లాడినప్పుడు, యెషయా అదే పని చేశాడు. ఆ సంభవం ముందుగా జరిగినట్టే అతడు మాట్లాడాడు (యెషయా 21:9). ఈ భాషాలంకారాన్ని "prolep sis" అని అంటారు. [30]John Risse, "Evil Beasts and the Victorious Lamb," sermon preached at the Southern Hills church of Christ, Abilene, Texas, 5 May 1991.

[31]"మంచి వార్త, చెడ్డ వార్త" అనే చర్చనీయాంశం నాకు తట్టింది కాని, నేను అభినందించే మూడవ పాయింటును Robert Mulholland కలిపాడు: "నీవు కోరుకో" (M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr [Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990], 244). [32]వచనం 9 "if" (అలాగైతే) అనే మాటను చేర్చుతుంది, కోరుకునేదాన్ని సూచిస్తుంది. [33]ఉగ్రత పాత్రలోనిది త్రాగడమనేది శిక్షకు సంబంధించిన సాధారణమైన బైబిలు అలంకారమైయుంది (యెషయా 51:17; యిర్మీయా 25:15; కీర్తన 75:8; మత్తయి 20:22; 26:39లను కూడ చూడు). [34]ద్రాక్షారసమును సూచించినప్పుడు "పూర్ణ బలంతో" ("ఏమీ కలపనీ" లేక "పలచన కానీ" కొన్ని తర్జుమాలు అంటాయి) "ఏమియు కలపకుండ" అనే ప్రయోగాన్ని పట్టుకొని భోజనపు బల్లమీద ద్రాక్షారసం నీళ్ల కలిపినదైయుంటుంది అని కొందరు భావిస్తారు. సాధారణంగా కలపడం ఒక పాలు ద్రాక్షారసంతో ఆరుపాళ్లు నీళ్లు. [35]"గంధకపు మంటను ఆర్పడం కష్టమే కాదు, అది వింతగా కారమయిన మంటగాను, అసహ్యామైన పొగలుగా కూడ వస్తుంది" (Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* [Nashville: Abingdon Press, 1993], 78). "ముందుగా నరకపు రుచి" ప్రకటన 3వ పుస్తకంలో 9:17, 18ల మీద కామెంట్స్‌లో గంధకమును గూర్చి ఎక్కువ సమాచారము కొరకు చూడు. [36]సాధారణంగా, యితరుల ముందు శిక్షింపబడే సమయంలో శిక్ష యొక్క

బాధ అధికమౌతుంది. (ఉదాహరణకు, యితరులున్నప్పుడు శిక్షించడాన్ని పిల్లలు యిష్టపడరు.) తన్ను ఎరుగనన్నవారిని దూతలయెదుట నేను ఎరుగనందును అని ప్రభువు అన్నారు (లూకా 12:9: మార్కు 8:38 చూడు). దూతలును, ప్రభువును దుష్టులు శిక్షింపబడుట చూచి సంతోషిస్తారని ఆ వచనంలో ఎట్టి సూచనయూ లేదు – కొందరు భావించినట్లు. [37]క్రీస్తు సమక్షంలో శిక్షింపబడడమని 14:9–11లోనిది పాపము కొరకైన నిత్య శిక్ష సూచించడం లేదంటారు. ఎందుకంటె నిత్య శిక్ష దేవుని సముఖమునుండి పారద్రోలబడి (2 థెస్సలొనీకయులకు 1:7–9; ప్రకటన 21:27; 22:14, 15లను కూడ చూడు). ఇది కరక్టే కావచ్చు, కాని 14:11 నిశ్చయంగా నిత్య శిక్షవలెనే వినిపిస్తుంది. ఇది దర్శనమేనని మనస్సులో ఉంచుకో. ఇది నిత్య శిక్షను సూచించనట్టయితే, కనీసం యిది దానివంటిదైయుంటుంది. [38]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 181. [39]మత్తయి 25:30; లూకా 16:23లను కూడ చూడు. ఎవడైన క్రీస్తును "sub-Christian" అని అనగలడా? [40]దేవుని ఆలయమైన శరీరము యొక్క అవయవాలను కత్తిరించి వేయుమని ప్రభువు ఉపదేశించలేదు (1 కొరింథీయులకు 6:19, 20), అయితే, మనం నశించిపోయేలా చేసే దేనినైనా దేహంలోనుండి తొలిగించమని ఆయన బోధిస్తున్నారు.

[41]David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* (St. Louis, Mo.: Concordia Publishing House, 1988), 99నుండి సేకరించబడింది. [42]13:10 అంతంలో ఉన్న ప్రయోగాన్ని తిరిగి చెప్పి, యిది పెంచడమైయుంది. "ఇక్కడ పరిశుద్ధుల ఓర్పు కనబడుచున్నది" అనే NASBలో ఉన్నది అక్షరార్థమైన తర్జుమా. "ఇక్కడ ఓర్పుకు విలువ యివ్వబడింది" అని ఆజ్ఞగా చేయడానికి అనేకమంది వ్యాఖ్యానకర్తలు, తర్జుమాదారులు పదాలను కలుపుతారు. విడువని యత్నమునకై ఆజ్ఞలు జారీచేయబడ్డాయి. ఈ ప్రయోగం ఏ రూపంగా తర్జుమా చేసినా, నమ్మకత్వానికి ప్రోత్సాహంగా మాత్రమే ఉద్దేశింపబడింది. "తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో" అనే పాఠంలో 13:10పై నోట్సును చూడు. [43]ఈ మాటలు వ్రాయబడినప్పుడు, "చక్రవర్తి ఆజ్ఞలను గైకొనడానికి బదులు దేవుని ఆజ్ఞలు గైకొనేవారు మరియు చక్రవర్తి యొక్క ప్రతిమ యెదుట యేసును ఎరుగనని చెప్పడానికి బదులు యేసునందు తమ విశ్వాసాన్ని నిలుపుకొన్నవారు" అనే ప్రత్యేకమైన భావన గుప్తమైయుండవచ్చు. [44]యోహాను కొన్ని సంగతులు వ్రాయనాజ్ఞాపింపబడ్డాడు (1:11, 19; 2:1, 8, 12, 18; 3:1, 7, 14) మరియు కొన్ని వలదని చెప్పబడ్డాడు (10:4). "వ్రాయుము" అనే ఆజ్ఞ యిచ్చిన ప్రతిసారి, దానివెంట వచ్చేదానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉన్నట్టు సూచింపబడింది (19:9; 21:5 చూడు). [45]వక్త సూచింపబడలేదు, కాని ఆయన దేవుడైయుండాలి లేక దేవుని పక్షంగా మాట్లాడే ఒకడైయుండాలని మనం అనుకుంటున్నాం. [46]"ఇప్పటినుండి" అనే ప్రయోగంలో కొన్ని యిబ్బందులు జతకూడి ఉన్నాయి. ఉదాహరణకు, ఈ ప్రయోగం వాక్యంలో ఎక్కడ రావాలి, అది దేన్ని మార్పుచేస్తుంది. (కొన్ని నవీన తర్జుమాలను పోల్చు.) 13వ వచనానికి ముందు ప్రభువునందు నిద్రించినవారు ధన్యులుకారని దాని అర్థం కాకపోవచ్చు. భవిష్యత్తులో బాధననుభవించే వారు చింతపడనక్కరలేదని బలీయంగా స్థాపించడమే కేవలం ఉద్దేశమైయుండవచ్చు: వారు ధన్యులైయుంటారు. [47]ఇది నొక్కి బలీయంగా స్థిరపరచడమే. మా ప్రాంతంలో దాన్ని "Yes, indeed!" (అవును నిజమే) అని అంటారు. [48]"వారి క్రియలు వారివెంట వెళ్లును" అని KJVలో ఉంది. అయితే "with" అనే మాట (తో) అసలు లేఖనంలో భాగమైయుంది. తన సేవలో వారు ఏమి చేశారో దేవుడు మరచువాడు కాడు (1 కొరింథీయులకు 15:58 చూడు). కడకు గిన్నెడు చన్నీళ్లు కూడ మరువబడవు (మత్తయి 10:42)! [49]ప్రకటనలోని తొలి ధన్యతకొరకు "నాథా, ఎందాక?" అని ప్రకటన 1వ పుస్తకంలో కన్పించే 1:3 మీద నోట్సు చూడు. [50]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 198 అదే గ్రీకు పదం "toil" అని 2:2లో తర్జుమా చేయబడింది. ప్రకటన 2:2పై నోట్సుకు ప్రకటన, 1వ పుస్తకం చూడు.

[51]Summers, 182. "విశ్రాంతి" అంటే, "కార్యకలాపాలు మానివేయడం" కాదు, కాని విశ్రమించడం. పరలోకంలో, మనం దేవుని సేవించుతాం. [52]D-Day అనేది రహస్యమైన తేదీకి సాధారణమైన మిలిటరీ పదం ("తెలియబడని తేదీ కొరకు" "D") దానిమీద మిలిటరీ కార్యకలాపాలు ఆరంభం కావాలి. అసలైన తేదీ ఉపయోగించడానికి బదులు ఈ కోడ్‌ను ఉపయోగించడానికి ఏర్పాటులు జరిగాయి – ఉదాహరణకు, "D-plus-3" (ఆరంభపు దాడి తరువాత మూడు రోజులు). బహుగా ప్రఖ్యాతిగాంచిన D-Day దాడి ఫ్రాన్సులోని Normandy వద్ద జరిగింది. చట్ట ప్రకారం ఆ సందర్భాన్ని యిప్పుడు సూచిస్తుంది. [53]Quoted in Burgess, 177.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "సువార్త" అనే మాటకు అర్థమేమి? ఏ భావంతో మొదటి దూత సందేశం "సువార్త" అయ్యింది?
2. ప్రాచీన బబులోను పట్టణాన్ని గూర్చి బైబిలు ఉపదేశాన్ని రివ్యూ చేయి. "మహా బబులోను" అనబడిన మెసొపొతమియా పట్టణపు కొన్ని గుణగణాలేవి?
3. (13, 14 అధ్యాయాలలో పరిచయం చేయబడినట్టు) ఘటసర్పం యొక్క జతపనివారెవరు? దేవునికి అవిధేయులమయ్యేలా వారిలో ప్రతి ఒక్కరు ఎలా ప్రయత్నిస్తారు?
4. అది సంభవించక ముందే, "బబులోను కూలిపోయెను ..." అని రెండవ దూత ఎందుకు అన్నాడు?
5. మృగానికి నమస్కరించితే కలిగే అల్పకాలపు ఫలితాలేమి? మృగానికి నమస్కరింప నిరాకరించితే, అల్పకాలపు ఫలితాలేవి?
6. మృగానికి నమస్కరించితే దీర్ఘకాలపు పర్యవసానాలేవి? ప్రభువుకు నమ్మకంగా నిలిస్తే వచ్చే దీర్ఘకాలపు ఫలితాలేవి?
7. దుష్టుల శిక్షను గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది? ఉపయోగింపబడిన పదాలకు నీ ప్రతిస్పందన ఏమి?
8. "ప్రభువునందు" అనే ప్రయోగానికి అర్థమేమి? "ప్రభువునందు మృతినొందుట" అంటే ఏమి?
9. "ప్రభువునందు మృతిపొందినవారు" ఏ విధంగా ధన్యులైయుంటారు?
10. 14:13లో "విశ్రాంతి" అనే మాటకు "పని చేయకుండుట" అని అర్థమా? పరలోకంలో మనం ఏ భావంలో "విశ్రాంతి" పొందుతాం?
11. ప్రభువుకు వెలుపల ప్రభువునందు చనిపోవడమంటే అర్థాన్ని రివ్యూ చేయి. నీవు దేన్ని కోరుకుంటావ్?



దూత ఆకాశ మధ్యమున ఎగురుట (14:6, 8, 9)